అధ్వాన్న స్థితిలో అంగన్వాడీ భవనం

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండలంలోని పెదబుడ్డిడి గ్రామంలో గల అంగన్వాడి భవనం అధ్వాన స్థితిలో ఉంది. ఈ భవనం 2018వ సంవత్సరంలో నిర్మించి నప్పటికీ భవనం పునాదులు బీటలు వారి భయానికి స్థితిలో ఉండటం అంతేకాకుండా భవనం ముందు వరండా టైల్స్ తో వేసినప్పటికీ నాణ్యత లోపం కారణంగా ఆ టైల్స్ పగిలిపోయి అధ్వానంగా తయారైంది. ఈ కేంద్రానికి చిన్నారులు, గర్భిణీలు బాలింతలు భయంతో రావాల్సిన దుస్థితి. చిన్నారులు వచ్చి వెళ్లేటప్పుడు అవి తగిలి జరగరానిది ఏమైనా జరిగితే దానికి భాద్యులు ఎవరు అని పలువురు బాహాటంగానే విమర్శిస్తున్నారు. ఇది ఇలా ఉండగా ఆ కేంద్రంలో పలు విలువైన రికార్డులు ఆట వస్తువులు కేంద్రానికి వచ్చే ఆహార నిల్వలు ఉంచాలంటే భయంగా ఉందని దీనికి ప్రధాన కారణం ప్రధాన ద్వారం తలుపులు పూర్తిగా పాడైపోయి పగిలిపోయి ఉన్నాయని కేంద్ర నిర్వాహకులు వాపోతున్నారు.. తాళం వేసినప్పటికీ నామ మాత్రమేనని ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి కేంద్రానికి మూలాధారమైన ప్రధాన ద్వార తలుపుల మరమ్మతులు చేయించి కేంద్రంలోని విలువైన రికార్డులను ఆట వస్తువులను ఆహార నిల్వల భద్రత కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

జాతీయ స్థాయిలో క్రీడాకారులు రాణించాలి

జాయింట్ కలెక్టర్ యస్వంత్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారికి ఉన్నత వేదికలపై అవకాశాలు కల్పించడమే ఈ క్రీడల ప్రధాన ఉద్దేశ్యమని జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి తెలిపారు. క్రీడలు కేవలం విజయం కోసం మాత్రమే కాదని, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించ డానికి ఉపయోగ పడతాయని ఉద్ఘాటించారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిల్లో రాణించాలని ఆకాంక్షించారు.జన్ జాతీయ గౌరవ దివాస్ వేడుకల్లో భాగంగా పార్వతీపురం మండలం బెలగాం గ్రామంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి ఆటలు, క్రీడలు ఐటీడిఏ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి జేసీ ముఖ్య అతిథిగా పాల్గొని ఆటలను, క్రీడలను లాంఛనంగా ప్రారంభించారు. ఆర్చరీ, జావలిన్ త్రో, వాలీబాల్, కబడ్డీ, వక్తృత్వ, వ్యాస రచన పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులను, కోచ్ లను, పీఈటిలు, పీడీలను జేసీ అభినందించారు. అనంతరం వాలీబాల్ క్రీడలో పాల్గొని జేసీ కాసేపు క్రీడాకారులతో కలిసి ఆడారు. క్రీడలతో విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం, ఉత్తేజంతోపాటు ఆరోగ్యంగా ఉంటారని, కావున ప్రతీవిద్యార్థి ఏదో ఒక క్రీడ, ఆటల్లో నైపుణ్యాన్ని పెంపుందించుకోవాలని అన్నారు. జిల్లాస్థాయి విజేతలు రాష్ట్ర స్థాయిలో కూడా పతకాలు సాధించి జిల్లాకు మంచి పేరును తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే వ్యాసరచన, వక్తృత్వ పోటీలను జేసీ తిలకించారు. ఈ కార్యక్రమంలో ఐటీడిఏ ఏపీఓ పి.మురళీధర్, ఆర్.కృష్ణవేణి, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నాయకో భాధ్యత స్వీకరణ

విశాలాంధ్ర-కురుపాం : రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్‌గా రంజిత్ కుమార్ నాయకో శనివారం విజయవాడలో భాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ ఎండీ, చైర్మన్‌ల సమక్షంలో 15మంది డైరెక్టర్లు శనివారం భాధ్యతను స్వీకరించి తొలి సమావేశంలో పాల్గొనటం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ, రాయితీ పథకాలు బ్రాహ్మణ కుటుంబాలకు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. తనకు ఈ పదవి ఇచ్చి అవకాశం కల్పించిన రాష్ట్ర విప్ తోయక జగదీశ్వరి, రాష్ట్ర కార్యదర్శి వీరేష్ దేవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గిరిజన యువకుడికి గాయాలు

విశాలాంధ్ర-సీతంపేట : మండలం హడ్డుబంగి హాస్టల్ సమీపంలో కొత్తూరు నుండి సీతంపేట వైపు ద్విచక్ర వాహనంపై వస్తున్న చింతాడ గ్రామానికి చెందిన ఎస్ రామారావు ప్రమాదవసత్తు ఆటో ఢీకొని తీవ్ర గాయాలై కుడికాలు విరిగిందని, గాయాలైన వ్యక్తిని సీతంపేట ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలు అందించారు. ఈ సంఘటనపై స్థానిక ఎస్సై వై అమ్మనరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది అని తెలిపారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటీకరించే ఆలోచన విరమించుకోవాలి

- నిర్వాహకులకు కనీస వేతనాలు చెల్లించాలి
- ప్రభుత్వ పాఠశాల శానిటేషన్ కార్మికులకు గుర్తింపు కార్డులు పనిముట్లు ఇవ్వాలి
- ఏపీ మధ్యాహ్న భోజనం కార్మిక సంఘం ప్రభుత్వ పాఠశాల శానిటేషన్ యూనియన్ సిఐటియు డిమాండ్

విశాలాంధ్ర-సీతంపేట : మండలం సిఐటియు కార్యాలయంలో మధ్యాహ్నం భోజనం కార్మిక సంఘం, పాఠశాల శానిటేషన్ కార్మికులు సమావేశం అనంతరం కరపత్ర ఆవిష్కరణ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో గత 22 సంవత్సరాలుగా విజయవంతంగా నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటీకరించే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నదని, అందులో భాగంగానే ప్రతి మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలలు, హైస్కూల్లలో ప్రస్తుతం నిర్వహిస్తున్న వంట విధానాన్ని రద్దుచేసి మండలానికి ఒక చోట స్మార్ట్ కిచెన్ పేరుతో సామూహిక వంటశాలలు నిర్వహించేందుకు జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రయత్నం చేస్తున్నారని ఈ ప్రయత్నాలను వ్యతిరేకిస్తున్నా మన్నారు. 9 సంవత్సరాల పాటు సిల్లిగవ్వ జీతం లేకుండా స్కూల్లో పిల్లలకు వేడివేడి భోజనాలు ఉండి అనారోగ్యాలు పాలై అప్పులు చేసి తాళిబొట్లు తనకా పెట్టి మధ్యాహ్న భోజన పథకాన్ని విజయవంతంగా నడుపుతున్న కార్మికులు పొట్ట కొట్టడం వాళ్ళ బ్రతుకులను రోడ్డుపైకి నెట్టి వేయడానికి ప్రయత్నం చేయడం చాలా అన్యాయం... ఇప్పటికే జిల్లాలు మూడు పట్టణ ప్రాంతాల్లో కేంద్రీకృత వంటశాలలో ఏర్పాటుచేసి పంపిణీ చేయాలన్న ఆలోచన విరమించుకోవాలి అలాగే మండలంలోని వేలాదిమంది మంది విద్యార్థులకు ఒకే చోట వంటవండి వాహనాల ద్వారా పంపిణీ చేయాలను కోవడం దుర్మార్గమైన చర్యని విమర్శించారు. గ్రామీణ ప్రాంతంలో ఈ విధానం అమలు చేస్తే పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పూర్తిగా అందకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గత అనేక సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన నిర్వహకులు సేవా దృక్పథంతో ఈ పథకం నిర్వహిస్తున్నారని లక్షల రూపాయలు ముందస్తు పెట్టుబడులు పెట్టి నిర్వహిస్తుంటే వారికి నష్టం చేకూర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు? వీరందరికి కనీస వేతనాలు చెల్లించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకుండా ఈ రకంగా ఉన్న ఉపాధిని కూడా తీసేయడం అత్యంత నీచమైన చర్యని అన్నారు. మహిళలను ఉద్ధరిస్తామన్న రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ఇలా మహిళలకు ద్రోహం ఏమిటని ప్రశ్నించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించి వారి వద్ద నుండి లక్షల్లో కమిషన్లు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు చేస్తున్న ప్రయత్నం ఇదని విమర్శించారు. ఈ ప్రైవేటీకరణ విధానాన్ని మధ్యాహ్న భోజన నిర్వాహకుల సంఘం, సిఐటియు వ్యతిరేకిస్తున్నదని, దీనిపై జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్న నిర్వాహకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఐక్యం చేసి పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు! కార్యక్రమంలో మధ్యాహ్న భోజన నిర్వాహకుల సంఘం మండల నాయకులు ప్రభుత్వ పాఠశాల శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎన్ రోయి భారీ, వి చామంతి,బి. గౌరమ్మ ,టి అంజలి, నవోమి, ఏ కావ్య, ఎస్ సంతోషి, వి.ప్రశాంతి బి.రోజా మని ,ఎం అంజలి ఎస్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి చదరంగం పోటీలతో కళకళలాడుతున్న జోగంపేట

విశాలాంధ్ర-సీతానగరం : 69వ ఏపీ స్టేట్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇంటర్ డిస్ట్రిక్ట్ చెస్ ఛాంపియన్ షిప్ 2025-26 పోటీలు(అండర్ 14,17,19 బాల, బాలికలు) మండలంలోని జోగింపేట ప్రతిభ కళాశాలలో, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో, కేజీబీవీ విద్యాసంస్థలలో జరగడంతో మూడు విద్యాసంస్థలలో, బయట హడావుడిగా ఉంది. పెద్దఎత్తున పోటీలలో పాల్గొన్న పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులు పెద్దఎత్తున రావడంతో జోగమ్మపేట కళకళ లాడుతుంది. మరోప్రక్క చదరంగం పోటీలు ఆన్లైన్ లో జరగడంతో నిర్వాహకులు పూర్తిస్థాయిలో ఇంటర్నెట్ సౌకర్యాలు ఏర్పాటు సక్రమంగా చేయక పోవడం వలన క్రీడాకారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో పిల్లలు ఆన్లైన్ వలన సకాలంలో పోటీలు జరగకపోవడం వలన వారి తల్లిదండ్రులు పడే ఇబ్బందులు అంతా ఇంతా కాదు. రాత్రి వేళల్లో ఇక్కడ ఉండేందుకు వారి తల్లిదండ్రులకు ఎటువంటి ఏర్పాట్లు లేకపోవడంతో వారు అటుపార్వతీపురం ఇటు బొబ్బిలి వెళ్లేందుకు పడే ఇబ్బందులు అంతాఇంతా కాదు. మరోవైపు రాష్ట్రస్థాయి క్రీడలు జరుగుతున్న దానికి సంబంధించి సమాచారాన్ని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు వివరాలు ఇచ్చేనాథుడే కరువయ్యారు. ఎవరిపర్యవేక్షణలో జరుగుతున్నాయో తెలియడంలేదు. రాష్ట్రంలోని ఎన్నిజిల్లాల నుండి ఎంతమంది క్రీడాకారులు పాల్గొన్నారో, గత రెండురోజులుగా జరిగిన వివరాలు సైతం తెలియజేయకపోవడం గమనార్హం. దీనిపై జిల్లా విద్యాశాఖ అధికారులుగానీ, మండల విద్యాశాఖ అధికారులు గాని పత్రికా విలేకరులకు ఎటువంటి సమాచారం అందజేయకపోవడం గమనార్హం.

జన జాతీయ గౌరవ దివస్ సందర్భంగా ఐటీడీఏ స్థాయి క్రీడా పోటీలు

విశాలాంధ్ర-సీతంపేట : ఐటిడిఏ పరిధిలోని గిరిజన సంక్షేమ పాఠశాలల విద్యార్థులకు శనివారం ఐటీడీఏ జిల్లాస్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ నిర్వహించడం జరిగింది. ఈ క్రీడలలో సీతంపేట ఐటిడిఏ పరిధిలో గల మూడు క్లస్టర్ నుంచి గిరిజన ఆశ్రమ,సంక్షేమ పాఠశాలలో నుండి సుమారుగా 150 మంది విద్యార్థిని విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడలకు హాజరయ్యారు. కబడ్డీ , వాలీబాల్, ఆర్చరీ, జావెలిన్ త్రో విభాగాల్లో పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను విశాఖపట్నం లో జరుగు రాష్ట్రస్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో సీతంపేట ఐటిడిఏ స్పోర్ట్స్ ఇంచార్జ్ జాకబ్ పాల్గొన్నారు. గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల పీడీలు మరియు పిఈటిలు ఈ పోటీలను నిర్వహించారు.

విద్యార్థులకు శక్తి టీంలు అవగాహన

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి మాధవ్ రెడ్డి ఉత్తర్వుల ప్రకారం, శక్తి టీమ్స్ నోడల్ ఆఫీసర్, ఎఎస్పీ మనీషా వంగలరెడ్డి ఆదేశాల మేరకు పార్వతీపురం శక్తి టీమ్ 1&2, పోలీస్ అధికారులు, సిబ్బంది శనివారం పార్వతీపురం చర్చివీధిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు పార్వతీపురంలోని విద్యార్థులకు పోక్సో చట్టాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఈగిల్ మరియు బాల్య వివాహాలు, డయల్ 112 సేవలపై మహిళల రక్షణ చట్టం,, బాల్య వివాహం 1098, ఆన్ లైన్ మోసాలు తగు జాగ్రత్తలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. జిల్లాలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి శక్తి టీం ఆధునిక సాంకేతికతను వినియోగిస్తోందని తెలియచేస్తూ ప్రతి ఒక్క విద్యార్థి శక్తి యాప్ రిజిస్ట్రేషన్ చేసుకుని అందులో ఉండే 11 ఫ్యూచర్స్ పై అవగాహన చేసుకుని ఆపద సమయంలో శక్తి యాప్ ఎలా వినియోగించుకోవాలో వారికి అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పార్వతీపురం శక్తి టీం 1 ఇంచార్జ్ మరియు ఎఎస్ఐ లెంక శ్రీనివాసరావు (1154), హెడ్ కానిస్టేబుల్ యు. గురుమూర్తి, మహిళా కానిస్టేబుళ్లు రామలక్ష్మి, పద్మ శక్తి టీం పాల్గొన్నారు.

కరెంటు సౌకర్యం కల్పించండి

కాగడాలతో వినూత్నంగా చేతులు జోడించి వేడుకుంటున్న ఆదివాసి గిరిజనులు

విశాలాంధ్ర-అనంతగిరి : అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం రొంపల్లి పంచాయతీ, డబ్బులపాడు గ్రామంలో 10 కుటుంబాల కొండదొర తెగకు చెందిన గిరిజనులు జీవనం సాగిస్తూ ఉన్నారు. దెబ్బలపాడు ఆవాసం రెవిన్యూ రికార్డులో నమోదయింది. 2013-14 సంవత్సరంలో సోలార్ ప్లాంట్ నిర్మాణం చేశారు. ఈ ప్లాంట్ విద్యుత్తు రావడం లేదు. రాత్రుల భోజనం చేయాలంటే కాగడాల చేతి బట్టి భోజనం చేయాలి. రోజు 12 గంటల విద్యుత్ వెలుగు ఉంటుంది. మరో 12 గంటలు చీకట్లో బతుకుతున్నాము. మా గ్రామం ఎక్కడ ఉందో అధికారులు కూడా తెలీదు. ఎత్తైన కొండ అవడంవల్ల. మమ్మల్ని ఎవరూ పట్టించుకోవడం లేదు. స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాల అవుతున్న విద్యుత్ అధికారులు సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. తర్వాత సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసిన అన్ని గ్రామాలకు గ్రిడ్ల ద్వారా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు. మా గ్రామాన్ని మర్చిపోయారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు మా గ్రామానికి విద్యుత్ వెలుగులు కల్పించండి. కనీసం మంచినీరు సౌకర్యం కూడా లేదు గడ్డమీద తాగుతున్నాము. అనారోగ్యం గురవుతే 7 కిలోమీటర్లు డోలు మోసుకుని కొండ కింది గ్రామానికి తీసుకురావాల్సిందే.

రోడ్డు సౌకర్యం కూడా లేదు... దీంతో మమ్మల్ని మనుషులుగా గుర్తించాలి : మా గ్రామంలో మొత్తం 30 కుటుంబాలు ఉండేవి. కనీస సౌకర్యాలు లేకపోవడంతో 15 కుటుంబాలు మా ఊరి విడిచి కొండకిందికి సొంతంగా ఇల్లు నిర్మాణం చేసుకొని జీవనం సాగిస్తున్నారు. కొండ కిందికి దిగితే మాకు ఇటువంటి ఆధారాలు లేకపోవడంతో కొండమీదనే మేము జీవనం సాగిస్తున్నాము. ఇప్పటికైనా మా గ్రామానికి కరెంటు సౌకర్యం కనీసం మౌలు సదుపాయాలు కల్పించి ఐటిడిఏపీఓ స్వయానమా గ్రామాన్ని సందర్శించాలని వేడుకోవడం జరుగుతుంది. రొంపిల్లి పంచాయితీ రెండవ వార్డ్ సభ్యుడు సోమిల అప్పలరాజు కొనపర్తి సింహాచలం గ్రామస్తులు కోసూరు అప్పన్నదొర, కోసూరు గంగులు కోసూరు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పది

- ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం ప్రథమ వార్షికోత్సవ రక్తదాన శిబిరం ఏర్పాటు
- రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు

విశాలాంధ్ర-పాడేరు : అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు అన్నారు. శనివారం ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆ సంఘం అల్లూరి జిల్లా కార్యాలయంలో అధ్యక్షులు టి మహేష్, కార్యదర్శి కె కృష్ణారావు, సంఘ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని రూబ్బన్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అంతకుముందు కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు కేకును తినిపించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం నిర్వహించడం అనేది ఎంతో గౌరవ కారణమన్నారు.భవిష్యత్తులో కూడా మరింత సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు. అన్ని దానాల కన్నా రక్తదానం అనేది చాలా గొప్పదని ఎంతోమంది ప్రాణాలను రక్షించిన వాళ్ళం అవుతామని ఆయన అన్నారు. అల్లూరి జిల్లా కేంద్రం జిల్లా ఆస్పత్రిలో రక్తము నిల్వలు లేక అనేకమంది ఇబ్బందులు పడుతున్న సమయంలో ఇటువంటి కార్యక్రమం నిర్వహించి రక్తపు నిలువలు పెంచుతూ అనేకమంది గర్భిణీలు రక్తం లేక ప్రాణాలు కోల్పోతున్న వ్యక్తులను కాపాడుతున్న మీకు ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. ఈ రక్త దాన కార్యక్రమం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి సుమారుగా 20మంది రక్తదానం శశి సేవాభావం చాటుకున్నారు. అలాగే వివిధ పత్రికలకు చెందిన సీనియర్ నాయకులకు అలాగే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బందికి, రక్తదానం చేసిన వ్యక్తులకు సాల్వ సత్కరించి మెమొంటు, ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన విలేకరుల సంక్షేమ సేవా సంఘం నాయకులు, అల్లూరి విలేకరుల సంక్షేమ సేవా సంఘం నాయకులు, జై భీమ్ సంఘం నాయకులు, ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు

స్పందించిన ఎక్సైజ్ శాఖ సీఐ ఎస్.శిరీష... విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర-కొమరాడ : శనివారం విశాలాంధ్ర దినపత్రిక వచ్చిన గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలపై దినపత్రికలో ప్రచురించడం అది పూర్తిగా అవాస్తవం ఎక్సైజ్ శాఖ శాఖ సీఐ విశాలాంధ్ర విలేకరులతో మాట్లాడుతూ శనివారం కొమరాడ మండలం శివిని, విక్రంపురం, గంగరేగువలస, రాజ్యలక్ష్మిపురం, కొమరాడ, ఇతర గ్రామాలలో పూర్తిస్థాయి తనిఖీలు నిర్వహించగా ఎటువంటి బెల్ట్ షాపులు లభ్యం కాలేదు. అదేవిదంగా అనాదికార మద్యం దుకాణాలు నిర్వహించిన వారి మీద కటినంగా చర్యలు తీసుకుంటున్నాము. గత నెల అనగా 10/2025 లో పార్వతీపురం మన్యం జిల్లాలో అనాదికార మద్యం దుకాణాలు బెల్ట్ షాపులో 13.86 లీటర్ల అక్రమ మద్యాన్నస్వాదినం చేసుకోవడం జరిగింది 16.10.2025 నుండి ఇప్పటివరకు అనగా 31.10.2025 వరకు 77 అనాదికార మద్యం దుకాణాలు (బెల్ట్ షాప్స్) పై కెసులు నమోదుచేసి 142.76 లీటర్ల అక్రమ మద్యాన్ని స్వాదినం చేసుకోవడం జరిగింది. అదేవిదంగా ప్రత్యేక బృందాలతో నిరంతరం తనిఖీలునిర్వహిస్తూ కేసులు నమోదు చేస్తున్నాము.

జిల్లా స్థాయి ఒకేషనల్ కోర్సులో బాలుర పాఠశాలకు జిల్లా స్థాయి బహుమతి

విశాలాంధ్ర-కొయ్యూరు : అల్లూరి జిల్లా పాడేరులో నిర్వహించిన వోకేషనల్ కోర్స్ జిల్లాస్థాయి స్కిల్ కాంపిటీషన్‌లో కొయ్యూరు బాయ్స్-1 పాఠశాల (బిఎఫ్ఎస్ఐ) బ్యాంకింగ్ ఫైనాన్స్ సర్విస్ మరియూ ఇన్స్యూరెన్స్ కోర్స్‌లో జిల్లా స్థాయి ప్రథమ బహుమతి లభించినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బ్యాంకింగ్ సర్విస్ మరియూ ఇన్స్యూరెన్స్ కోర్స్ వోకేషనల్ టీచర్ మాకిరెడ్డి శ్యామ్ మహేష్‌బాబు ఇచ్చిన గైడెన్స్‌తో విధ్యార్థులకు ఈ జిల్లా స్థాయి ప్రథమ బహుమతి వచ్చినట్టు హెచ్‌ఎం తెలిపారు. ఎలెక్ట్రానిక్ అండ్ హార్డ్వేర్ వోకేషనల్ టీచర్ బొడ్డు సిసింద్రీనాయుడు శిక్షణతో తదుపరి విధ్యార్థులకు జిల్లా స్థాయి సెకండ్ బహుమతి ధక్కినట్టు హెచ్ ఎం తెలిపారు. ఈ కాంపిటెషన్‌లో విజేతలకు అసిస్టెంట్ కలెక్టర్ సాహితీ మరియు జిసిడిఓ కవిత చేతుల మీదుగా ఈ బహుమతులు విధ్యార్థులు పొందినట్టు ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయి సిల్క్ కాంఫీటేషన్‌కి (బిఎఫ్ఎస్ఐ) ట్రేడ్ ఎంపిక అయ్యినట్టు హెచ్ ఎం శ్రీనివాసరావు తెలిపారు. తమ పాఠశాల నుంచి పాల్గొన్న విధ్యార్థులకు జిల్లా, రాష్ట్ర స్థాయి బహుమతులు లభించటం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది ఈ విధ్యార్థులను అభినందించారు.

గంజాయి వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : మండల కేంద్రం దుంబ్రిగుడ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు పోలీస్ శాఖ ఈగల్ టీం ఆధ్వర్యంలో గంజాయి వల్ల కలిగే అనర్థాలపై శనివారం అవగాహన పరిచారు. ఈ సందర్భంగా గంజాయి పండించడంతో పాటు రవణ చేయడం, సేవించడం చట్టరీత్యా నేరమని, ఇటువంటి చెడు పనులకు పాల్పడితే కఠిన చర్యలతో పాటు జైలు శిక్ష విధించడం జరుగుతుందని అవగాహన కార్యక్రమంలో విద్యార్థులకు చెప్పారు. ప్రతి ఒక్కరు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి విద్యపై దృష్టి పెట్టి బంగారు భవిష్యత్తును ఎంచుకోవాలని విద్యార్థులకు పరివర్తన కార్యక్రమంలో అవగాహన పరిచారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మూతపడిన పాఠశాలలు... అధికారుల ఆదేశాలు బేఖాతరు

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం దారకొండ, గుమ్మిరేవుల, దుప్పులవాడ పంచాయితీలలో పలు పాఠశాలలు శనివారం మూతపడ్డాయి. ఇటీవల మొంతా తుఫాన్ ప్రభావం వలన ప్రభుత్వ 3 రోజుల పాటు పాఠశాలలకు సెలవు ప్రకటించిన సంగతి తెలిసిందే. దానివలన రెండో శనివారం పాఠశాలలకు సెలవు లేదని యదావిధిగా పాఠశాలలు తెరవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అవేమి మాకు వర్తించవన్నట్టు ఈప్రాంతంలో పాఠశాలలకు తాళాలు వేసుకొని టీచర్స్ తమ స్వగ్రామాలకి వెళ్లిపోవడంతో పిల్లల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై మండలం విద్యాశాఖ అధికారిని వివరణ కోరగా ఈరోజు పాఠశాలలకు సెలవు లేదని వారు సెలవు తీసుకున్నట్టు మాకు ఎటువంటి సమాచారం లేదని తెలిపారు. పాఠశాలలకు ఎవరైతే సెలవు లేకున్నా పాఠశాలకు తాళం వేసుకొని టీచర్స్ తమ స్వగ్రామాలకు వెళ్లిపోయారో వారిపై సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

రోజురోజుకు పెరుగిపోతున్న గిరిజనేతరుల అక్రమ నిర్మాణాలు

నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్న రెవెన్యూ, పంచాయితీ అధికారులు

విశాలాంధ్ర-హుకుంపేట : మండల కేంద్రంలో గిరిజనేతరుల అక్రమ నిర్మాణాలు రోజురోజుకు విపరీతంగా పెరిగిపోతోందనీ, వాటిని నిలువరించ దంలో రెవెన్యూ అధికారులు, పంచాయితీ అధికారులు నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నారని ఆదివాసి గిరిజన సంఘం కార్యదర్శి టి.క్రిష్ణరావు, నాయకులు వి లక్ష్మణరావు, ఎస్ హైమావతి తెలిపారు.శనివారం వారు స్థానిక విలేకరులతో మాట్లా డుతూ గిరిజనేతరులు చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై సంబంధిత మండల స్థాయి అధికా రులకు అనే కమార్లు పిర్యాదు చేసినా కనీసం స్పందించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో జరు గుతున్న అక్రమ నిర్మాణాలను సంబంధిత అధికారులే ప్రోత్సహిస్తున్న కారణంగానే అక్రమ నిర్మాణాలు రోజు రోజుకి పెరిగి పోతున్నాయన్నారు. దీనికారణంగానే ఆదివాసులు, గిరిజన సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక ఉద్యమాలకు పూనుకోవాల్సివస్తుందనీ వారు తె లిపారు.మండల కేంద్రంలో అక్రమంగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం నిలుపుదల చేయడానికి అధికారులు ఎందు కు నిర్లక్ష్యం చేస్తున్నారని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా మండల కేంద్రంలో అక్రమంగా నిర్మి స్తున్న నిర్మాణాలు ఆపకపోతే జిల్లా కేంద్రంలో స్థానిక ఆదివాసులతో భారీ ఎత్తున ఆందోళన చేయడం తప్పదని వారు అన్నారు. 1/70 భూబదలాయింపుచట్టం ఆదివాసులకు ప్రత్యేక రక్షణ కవచం ఆదివాసుల ఉమ్మడి ఆస్తి, వాటిని కాపా డు కోవలసిన బాధ్యత ప్రతి ఒక్క ఆదివాసీ పౌరుడిపై ఉందని వారన్నారు.కొంతమంది స్థానిక గిరిజనులు, రాజకీయ దళారీలు గిరిజనేతరుల ఓట్ల కోసం,మరి కొద్దిమంది ఈజీ మణికి అలవాటుపడి బినామీలుగా మారి వారి స్వప్రయోజనం కోసం ఆదివాసుల ఉమ్మడి ఆస్తినీ గిరిజనేతరులకు దారాదత్తం చేస్తు గిరిజన ద్రోహు లుగా మిగులుతూ న్నారన్నారు. వీరి మూలానే అక్రమ నిర్మాణాలు పెరిగి పోతున్నాయని వారన్నారు. గిరిజనేతరులతో, అధికారులతో కుమ్మకై ప్రశ్నించిన గిరిజన సంఘంనాయకులపై ఇప్ప టికే అనేక అక్రమ కేసులు బనయిం చడమే కాకుండా ప్రత్యక్ష దాడులకు తెగబడు తున్నారన్నారు. గిరిజనేతరులు వాటిని ఆసరాగా చేసుకొని విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారికి బుద్ధి చెప్పడానికి ఆదివాసి ప్రజానీకం ఆదివాసీ గిరిజన సంఘనికి మద్దతుగా కలిసి రావాలని వారు పిలుపునిచ్చారు. తక్షణమే మండలంలో జరుగుతున్న అక్రమ నిర్మా ణాన్ని నిలుపుదల చేసి ఎల్టీ ఆర్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో ఆదివాసి గిరిజన సంఘంనాయకులు టీ క్రిష్ణరా వు, వి లక్ష్మణరావు, ఎస్ హైమావతి,డి క్రిష్ణమూర్తి, పి లింగమూర్తి, కె అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

10న సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర హుకుంపేట : స్థానిక మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 10 వ తేదీన సోమవారం నిర్వహిస్తు న్నామని ఎంపీడీవో రమాదేవి తెలపారు.ఈసందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సమావేశానికి మండల స్థాయి అధికారులు,దాదాపుగా 28 శాఖల అధికారులు హాజరుకావాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీపీ కూడా రాజబాబు అధ్యక్షతన వివిధ శాఖల అధికారులు మండలంలో వారి పని తీరుపై సమీక్ష ఉంటుందని ఆయన తెలిపారు.33 పంచాయతీలకు సంబంధించిన సర్పంచులు, ఎంపీటీ సీలు హాజరు కావాలన్నారు.ఈ సమావేశాని కి హాజరు కాని అధి కారులపై జిల్లా కలెక్టర్ వారికి ఫిర్యాదు చేయవలసి ఉంటుందని ఆమె తెలిపారు.

ఉచ్చులో పడి పశువు మృతి

విశాలాంధ్ర-జి.మాడుగుల: మండలంలోని నుర్మతి పంచాయతీ మద్దివీధి గ్రామంలో శనివారం పందులకు వేసిన ఉచ్చును గ్రామానికి చెందిన గొల్లోరి ప్రసాద్‌కు చెందిన దుక్కి ఎద్దు మృత్యువాత చెందింది. దుక్కి ఎద్దు మృతి చెందడంతో ఆర్థికంగా నష్టపోయనని బాధితుడు విచారం వ్యక్తం చేశారు.

ఎర్నాకుల నాగరాజు కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : పార్వతీపురం మన్యం జిల్లా, గుమ్మలక్ష్మీపురం మండలం ఎల్విన్ పేట గ్రామానికి చెందిన ఎర్నాకుల నాగరాజు వాళ్ళ అమ్మగారు అయినటువంటి ఎర్నాకుల లలిత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ %చ% కురుపాం ఎంఎల్ఏ తోయక జగదీశ్వరి శనివారం నాడు నాగరాజు గారి స్వగృహానికి వెళ్లి పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

కుంకుమపూడిలో కోటి సంతకాల సేకరణ

వైసిపి మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్

విశాలాంధ్ర-జీకే వీధి : గూడెం కొత్త వీధి మండలం కుంకుమ్ పూడి గ్రామంలో వైసిపి మండల అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుమారి, జీకే వీధి సర్పంచ్ కె సుభద్ర ,మండల ఉపాధ్యక్షులు వంతల అరుణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు ,మండల యూత్ అధ్యక్షులు కే బాబి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కంకిపాటి నారాయణరావు, ఈ జీకే వీధి సూపర్ సర్పంచ్ కె.కృప, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సంతలో పచ్చి బోస్తు రిపికాలకు గిరాకీ

విశాలాంధ్ర-హుకుంపేట : మండలంలోని ప్రతి వారం జరుగు శనివారం సంతలోని రైతులు పండించే ప్రతి ఏడాదికి సీజన్లో వచ్చే పచ్చి బోస్తురిపికాలకు మంచి గిరాకీ పలికింది. తొలివారం కావటంతో వ్యాపారులు కంటిలో కనిపించిన వెంటనే ఎగబడి పోటాపోటీతో కిలో పచ్చి బోస్తు రిపికాలు 250 నుంచి 300 వరకు వ్యాపారులు కోనుగోలు చేయ టంతో రైతులు అనందం వ్యక్తం చేసారు.ఈ ధరలు ప్రతి వారం కోను గోలు జరిగి తే రైతులకు మంచి ఆదాయం వస్తుందని సంతలో వచ్చిన జనలు అనుకోంటున్నారు. రైతలు వచ్చే వారం మరింత ధరలు పెంచితే బోస్తురి పికాలు రైతులు తెస్తారని వ్యపారులు అలోచనలో ఉన్నారు.

శతామృత కలసారాధనకు ఎమ్మెల్యే జగదీశ్వరికి ఆహ్వానం

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండల కేంద్రంలోని శ్రీసత్య సాయి భజన మండలి ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీన నిర్వహించబోవు శతామృత కలసారాధనకు ప్రభుత్వ విప్ కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరికి ఆహ్వానం ఇచ్చినట్లు సత్యసాయి భజన మండలి కన్వీనర్ కోలక నాగరాజు తెలిపారు. కాగా అదేరోజు వందకలశాలకు వందమంది నారాయణులకు,వెయ్యి కేజీల బియ్యం,వంద కేజీల చొప్పున 10 రకాల నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఈనెల 23న సత్యసాయి శత జయంతి ఉత్సవాలకు ఎమ్మెల్యే జగదీశ్వరికి ఆహ్వానం ఇవ్వడం జరిగిందని అన్నారు.

ఉచిత గ్యాస్ కనెక్షన్లకు అప్లై చేసుకోవాలి

విశాలాంధ్ర-జీకే వీధి : ప్రధానమంత్రి ఉజ్వల యోజన 3.0 పథకం ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్లు కేంద్ర ప్రభుత్వం అందిస్తుందిని జీకే వీధి గ్యాస్ ఇన్చార్జి దేశగిరి కృష్ణ పడాల్ అన్నారు. ఈ పథకంలో ఉచిత గ్యాస్ పొందాలంటే కుటుంబంలోని వారు ముందు ఎప్పుడు గ్యాస్ కనెక్షన్ పొంది ఉండకూడదుని ఉద్యోగస్తులకు ఈ పథకం వర్తించదన్నారు.దీనికి18 సంవత్సరాలు నిండిన మహిళలు మాత్రమే అప్లై చేసుకోవాలన్నారు .కావలసిన పత్రాలు రేషన్ కార్డు లో యాడ్ అయి ఉన్న కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు జిరాక్స్, కాస్ట్ సర్టిఫికెట్, బ్యాంక్ అకౌంట్, మరియు ఫోటోలు. పీఎం యు వై 3.0 పథకం ద్వారా గ్యాస్ పొందాలనుకునే వారు మీ పరిధిలో ఉన్న గ్యాస్ ఆఫీస్ నందు అప్లై చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

ఏపీఎఫ్‌డిసిలో ఉద్యోగాల నియామకం చేపట్టాలి

కాఫీ కార్మికులకు రోజువారి కూలి రేట్లు, పండ్ల సేకరణ రేట్లు పెంచాలి

కాఫీ కార్మిక సంఘం హెల్పర్స్ కార్మికులు

విశాలాంధ్ర-పాడేరు : గత మూడు రోజుల నుంచి కాఫీ కార్మికులు సమ్మెలో భాగంగా శనివారం (మూడవ రోజు) కూడా మినుములూరు కాఫీ ఎస్టేట్ కార్యాలయం ముందు కాఫీ కార్మిక సంఘం హెల్పర్స్, మరియు కార్మికులు సంయుక్తంగా టెంట్ వేసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కార్మికులు. కాఫీ కార్మిక సంఘం హెల్పర్స్, మరియు కార్మికులు మాట్లాడుతున్నారు. సమ్మె అనివార్యం కారణంగా ప్రధానంగా సంస్థను కాపాడుకొనే ప్రయత్నంలో భాగంగానే సమ్మె అనేది జరుగుతుందని, ప్రధానంగా 2024 నవంబర్లో జరిగినటువంటి ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలని, కోరుతూ 6వ తారీకు నుండి సమ్మె చేపట్టడం అనేది జరుగుతుంది. ఏపీ ఆఫ్ డి సి సంస్థలో గతంలో క్రింద స్థాయి నుండి పై స్థాయి వరకు సుమారుగా 350 మంది వివిధ స్థాయిలో సిబ్బంది ఉండేవారనీ క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షించే (పనులు చేయించే) దాంట్లో ప్రధానంగా ప్లాంటేషన్ కండక్టర్స్ 90 మంది వరకు ఉండేవారనీ, ఇప్పుడు కేవలం 18 మంది మాత్రమే హెల్పర్స్ ఉన్నారనీ.. రిటైర్మెంట్ అయిపోతున్నప్పటికీ వాళ్ళ స్థానాల్లో భర్తీ జరగడం లేదనీ, హెల్పర్స్ పేరుతో 2010 లో 18 మందిని నియామకం చేపట్టి కనీస వేతనంలో ఇవ్వకపోగా వల్ల కష్టాని దోచుకొంటున్నారని, ప్రమోషన్స్ ఇవ్వకపోగా, కనీసం క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి పోస్టులైన ప్లాంటేషన్ కండక్టర్స్ ను కూడా నియమించకపోవడంతో ఉన్న హెల్పర్స్ పని భారం పెరగడమే కాకుండా 90 మంది ఉండవలసినటువంటి ప్లాంటేషన్ కండక్టర్స్ కేవలం హెల్పర్స్ తో 18 మందితో మాత్రమే సుమారుగా 3 ఏళ్ళు హెక్టార్లను క్షేత్రస్థాయి పనులు చేయించుకొని వాళ్ళు కష్టాన్ని యాజమాన్యం దోచుకుంటుందనీ, కావున తక్షణమే ప్లాంటేషన్ కండక్టర్స్ నియమాకం చేపట్టి వివిధ స్థాయిలో ఉన్నటువంటి సిబ్బంది నియామకం చేపట్టే సంస్థను పూర్వ వైభవం తీసుకురావాలని డిమాండ్ చేస్తూనామన్నారు, అలాగే పెరుగుతున్న ధరలకు అనుగుణంగా గత అక్టోబర్ నుంచి పెరిగినటువంటి విడిఏ పాయింట్లు ప్రకారం రోజువారి కూలి రేట్లు పెంచాలని, పండ్ల సేకరణ రేట్లు పెంచాలని, ఏపీసీలుగా ఉన్న వాళ్లందర్నీ ప్లాంటేషన్ కండక్టర్స్‌గా గుర్తించి, గ్రామాల నుండి రోజు పనులకు వచ్చే కార్మికులకు పర్మినెంట్ కార్మికులుగా గుర్తించి, వాళ్లకు పిఎఫ్, ఈఎస్ఐ, గుర్తింపు కార్డులు వివిధ పండుగలకు ఇవ్వవలసిన ప్రి మాస్టర్లు ఇవ్వాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, తోటల్లో ప్రమాదాలు జరిగితే మెడికల్ ఖర్చులు యాజమాన్యం చెల్లించాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో హెల్పర్స్, కాంతమ్మ, సత్యనారాయణ, రాంబాబు, దేవి, వరలక్ష్మి, మంగమ్మ, లక్ష్మి, చిన్నలమ్మ కార్మికులు ఆందోళన పాల్గొన్నారు.

మంత్రి నిమ్మలను కలిసిన కూటమి నాయకులు

గండి పోచమ్మ గుడిని తరలించండి

విశాలాంధ్ర-దేవీపట్నం : మండలంలోని గొందూరు లో వేంచెసిన మాతృశ్రీ గండి పోశమ్మ ఆలయం ను ముంపు యేతర ప్రాంతానికి తరలించి దేవస్థానంకు పూర్వ వైభవం వచ్చేలా చూడాలని మంత్రి నిమ్మల రామానాయుడు కలసి కోరినట్టు కూటమి నాయకులు పేర్కొన్నారు. చుట్టు ప్రక్కల పరిసర గ్రామాలు ఖాళీ చేసి సుమారు ఐదేళ్లు అవుతుందని పోలవరం బ్యాక్ వాటర్ కారణంగా ఏటా నాలుగైదు నెలలు పాటు అమ్మ వారు వరదనీటిలోనే ఉంటుందని 1991 వ సంవత్సరంలో ప్రభుత్వం ఈ ఆలయం ను అప్పటి వరకు గిరిజనుల గ్రామ దేవతగా సోదే వారి ఆడపడచుగా దీప దూప నైవేద్యాలు అందుకుంటున్న ప్రభుత్వం ఆదీనంలోకి తెచ్చుకుంది. పోలవరం పుణ్యమా అంటూ అసంఖ్యాకమైన భక్తులను సమ కూర్చుకొని నిత్యం పూజాలందుకుంటున్న అమ్మ వారిని ప్రభుత్వం పోలవరం నిర్వాసితులు వలే నిర్లక్ష్యం చేసింది. ఏటా లక్షల్లో వివిధ రూపాల్లో అమ్మ వారికి ఆదాయం ఒనకూరేది ఎప్పుడు అయితే గ్రామాలను ఖాళీ చేశారో అప్పుడే అప్పుడే అమ్మవారికి ఆదరణ కరువైంది. ఎక్కడెక్కడ నుంచో భక్తులు అమ్మ వారిని దర్శించు కోసేందుకు ఇక్కడకకు వచ్చేవారు. అటువంటిది ప్రభుత్వం లోని అధికారుల వల్ల పూర్తిగా ఆదరణ కోల్పోయింది. ఏటా జరిగే చీరలు రవికెలు లడ్డు ప్రసాదం వేలం పాటలు ఏదో మొక్కుబడిగా జరుగుతున్నాయి. సంవత్సరం పొడవునా అమ్మ వారిని పర్యాటకులను నమ్ముకొని ఎన్నిసార్లు వరదలు వచ్చినా అక్కడ వ్యాపారులు తాత్కాలిక పాకలు నిర్మించుకొని వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. ఇక్కడ పని చేసే ఉద్యోగులను వేరే దేవస్థానం కు డిప్యూటేషన్ మీద పంపి కేవలం దీప దూప నైవేద్యాలు కొరకు ఒకరిద్దరు ను ఉంచి మమ అన్పిస్తున్నారు. ఆ ఉద్యోగులు వాళ్ళ పిల్లలకు ఆ భాద్యతలు అప్పగించి వారు వేరే పనులు చేసుకుంటున్నారు. ఇక్కడ దేవస్థానం ఆలయ అధికారి ఉండరు గుమస్తా ఉండరు. ఎవ్వరైనా అడిగితే ఒకేమాట ఫలానా ఆలయంకు డిప్యూటేషన్ పై వెళ్ళారని చెప్పడం పరిపాటి. టూరిజమ్ పుణ్యమా అంటూ కొద్దో గొప్పో జనం అక్కడ కన్పిస్తున్నారు లేదంటే పోలవరం ముంపు గ్రామాలకు పట్టిన గతే అమ్మ వారి ఆలయం కు పట్టును అనేది జగమెరిగిన సత్యం. మరి అమ్మ వారికి మోక్షం ఎప్పుడు జరిగేనో మరి.

కొక్కిరాపల్లి పాఠశాలలో చెత్తను తొలిగింపు

విశాలాంధ్ర- జి.మాడుగుల: మండలంలోని పాలమామిడి పంచాయతీ కొక్కిరాపల్లి ఆశ్రమ పాఠశాల అవరణలో పేరుకుపోయిన చెత్తను పాఠశాల హెచ్ఎం డి.రాంబాబు ఆధ్వర్యంలో శనివారం చెత్తను తొలిగించారు. స్థానికుల గ్రీవెన్స్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఇటీవల వర్షాలు వర్షాలు అధికంగా ఉండడంతో చెత్తను నిలువ ఉండిపోయిందని హెచ్ఎం వివరించారు. గిరిజన విద్యార్థుల ఆరోగ్యల పట్ల ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

గిరిజన గ్రామాల్లో అసంపూర్తి పాఠశాల భవనాలు పూర్తి చేసేదెప్పుడు..?

ఆదివాసి గిరిజనాభ్యుదయ సంఘ అధ్యక్షులు ఆరిక చంద్రశేఖర్ డిమాండ్

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండలంలోని గిరిజన గ్రామాలైన చినతోలుమండ గూడ నిలగళ్ళ గూడ పెదదోడిజ గ్రామాలలో సర్వ శిక్ష అభియాన్ నిధుల ద్వారా పాఠశాల అదనపు భవనాలకు నిధులు మంజూరు చేసి అసంపూర్తిగా ఉన్న భవనాలను ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘ అధ్యక్షులు ఆర్య చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. గతంలో మంజూరై ఈ భవన నిర్మాణాలకు ముందుగానే కొంత నిధులు మంజూరు చేయడంతో ఆ వచ్చిన నిధులతో కొంతమేర పనులు చేయబడ్డాయి. మిగతా పనుల నిమిత్తం నిధులు విడుదల చేయకపోవడంతో ఆ పాఠశాల భవనాలు అసంపూర్ణంగానే ఉండిపోయాయని ఆయన అన్నారు కాగా అసంపూర్తిగా నిలిచిపోయిన పాతశాల భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఇదివరకే గిరిజన సమస్యల కోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక గ్రీవెన్స్ లో ప్రాజెక్ట్ అధికారికి వినతిపత్రంకూడా ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు.

నీలంవలస జలపాతం ప్రకృతి పర్యాటకులకు కొత్త గమ్యస్థానం

కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి

విశాలాంధ్ర-పాచిపెంట : ప్రకృతి పర్యాటకులకు కొత్త గమ్యస్థానం నీలంవలస జలపాతం అని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. పాచిపెంట మండలంలో ఉన్న సుందరమైన నీలంవలస జలపాతం పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోందన్నారు. శనివారం నేలమ్మ వలస సమీపంలో గల జలపాతాన్ని సందర్శించారు. దట్టమైన అటవీ ప్రాంతంలో, కొండల నడుమ నెలకొని ఉన్న ఈ జలపాతం, ప్రకృతి అందాలను ఆస్వాదించే వారికి ఒక ప్రశాంతమైన వాతావరణాన్ని అందిస్తుందని చెప్పారు. జిల్లా పర్యటనలో భాగంగా పాచిపెంట మండలం నీలంవలస జలపాతాన్ని శనివారం జిల్లా కలెక్టర్ సందర్శించారు. అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన ఆయన యువతకు, అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రకృతి పర్యటకులు, సాహస యాత్రికులు, ఛాయాగ్రహకులు నీలంవలస జలపాతాన్ని సందర్శించి, ఇక్కడి ప్రశాంతమైన వాతావరణాన్ని అనుభూతి చెందుతారని తెలిపారు. ఇంతటి ప్రకృతి సహజ సిద్ధమైన జలపాతానికి పర్యాటకులు విశేషంగా వచ్చేలా అన్ని మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఇక్కడికి విచ్చేసే సందర్శకులు ఈ ప్రదేశం సహజత్వాన్ని కాపాడేలా చూడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని యువతకు సూచించారు. అనంతరం పిల్లల కొరకు రాళ్ళతో ఏర్పాటుచేసిన స్విమ్మింగ్ పూల్ ను పరిశీలించి దాన్ని శుభ్రపరిచే కార్యక్రమంలో యువత, అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులతో పాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు కుర్రజన్ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

సంతకాలతో కూడిన కోటి సంతకాల పత్రాలు అందజేత : మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర -పార్వతీపురం రూరల్: పిపి విధానాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ ప్రక్రియలో భాగంగా మండలంలోని నర్సిపురం గ్రామానికి చెందిన ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తూ వారు సేకరించిన కోటి సంతకాల ప్రక్రియలో భాగంగా సంతకాల పత్రాలను మాజీ ఎమ్మెల్యే జోగారావుకు తన క్యాంపు కార్యాలయంలో శనివారం అందజేశారు. 1,000కి పైగా సంతకాలతో కూడిన కరపత్రాలను ఆయనకు పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు కలిసి అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వారిని అభినందిస్తూ పార్టీ అధ్యక్షులు పిలుపుమేరకు కార్యక్రమాన్ని గ్రామంలో విస్తృతంగా చేపట్టి ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా ప్రజల వద్ద నుంచి పూర్తిస్థాయిలో మద్దతు కూడగట్టి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసినందుకు మీ అందరిని అభినందిస్తున్నా మని ఇదే రీతిలో భవిష్యత్ కార్యక్రమాలను కూడా గ్రామంలో విజయవంతం చేసి మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరవేయడానిక కలిసికట్టుగా పనిచేయాలని ఆయన తెలిపారు.

జిల్లా పరిషత్ నిధులతో సీసీ, డ్రైనేజీ నిర్మాణాలు

విశాలాంధ్ర-అనంతగిరి : మండలం ఎగువశోభ పంచాయితీ పరిధిలో గల పొర్నపాదొర్,బీసుపురం గ్రామాల్లో జిల్లా పరిషత్ నిధులతో సి.సి డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు ఎగువశోభ సర్పంచ్ కొర్ర.సింహాద్రి టోకురు సర్పంచ్ కిల్లో మోస్య ఈ సందర్భంగా జడ్పీటీసీ దీసరి గంగరాజు మాట్లాడుతూ జిల్లా పరిషత్ నిధులతో పొర్నపాదొర్ గ్రామంలో 5 లక్షలు బీసుపురం గ్రామంలో 5 లక్షలు డ్రైనేజీ నిర్మాణానికి నిధులు కేటాయించి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. దపాల వారిగా జిల్లా పరిషత్ నిధులు కేటాయించి మండల అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరుగుతుంది. మరేని నిధులు కేటాయించి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు సాగర ప్రసాద్, సిపిఎం పార్టీ నాయకులు సోమెల నాగులు, గెమ్మెల దేవన్న, జాముగుడ వార్డు సభ్యులు సోమెల.మద్దు, సాగర.అనిల్ పీసా అధ్యక్షుడు అనంతగిరి మాజీ వైస్ సర్పంచ్ జన్ని గుండు పొర్నపాదొర్ గ్రామపెద్దలు సాగర సన్యాసి, పాంగి నాగేశ్వరరావు, పాంగి దాసు, పొట్టంగి రాంప్రసాద్, సాగర కిరాణ్, సాగర ముత్యాలమ్మ, పాంగి జ్యోతి, సాగర రాములమ్మ, పొట్టంగి రాములమ్మ మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

బయ్యనపల్లి దొర మృతి.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు

విశాలాంధ్ర-గంగవరం : గంగవరం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బలుమూరి సత్యనారాయణ (బయ్యనపల్లి దొర) మృతి పార్టీకి తీరని లోటు మాజీ ఎమ్మెల్యే , రంపచోడవరం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. శనివారం ఉదయం దొర పార్థేవ దేహాన్ని మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు సందర్శించి నివాళులర్పించారు. సీనియర్ నాయకుడు సత్యనారాయణ (దొర) కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దొర లాంటి నాయకుడు మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చు. అనంతరం బయ్యనపల్లి గ్రామ శివారులో స్మశాన వాటిక వద్ద దొర అంత్యక్రియలు ఘనంగా జరిగాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వై వెంకటేశ్వరరావు, మండల ఇంచార్జ్ సిహెచ్ రఘునాథ్, జడ్పిటిసి సభ్యురాలు బేబీ రత్నం, ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు తాతపూడి ప్రకాష్, కో ఆప్షన్ సభ్యులు కేఎస్ ప్రభాకర్, మండలానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ప్రజాప్రతినిధులు అభిమానులు పాల్గొని నివాళులర్పించారు.

ఘనంగా ముగిసిన డా:బీఆర్ అంబేద్కర్ బహిరంగ సభ

నూతన అధ్యక్ష కార్యదర్శులుగా సాగర్, సుదర్శన్‌కుమార్

విశాలాంధ్ర-చింతూరు : చింతూరు మండల డా:బీఆర్ అంబేద్కర్ కుటుంబ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బహిరంగ సమావేశం ఎర్రంపేట లో గల ఏఎస్ఆర్ డిగ్రీ కళాశాల లో లాడే శ్రీనివాసరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశానికి వీఆర్ పురం,కూనవరం,ఎటపాక మండలాల నుండి బీఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు, సంఘ సభ్యులు అదేవిధంగా చింతూరు పరిసరాలలో ఉంటున్న ఎస్సి సామాజిక వర్గానికి చెందిన కుటుంబ సభ్యులు, చతిస్గఢ్ రాష్ట్రం నుండి కుంట, సుకుమా ఒరిస్సా రాష్ట్రం నుండి మోటు సంఘ సభ్యులు దాదాపుగా రెండు వందల మంది సంఘ సభ్యులు ఈ కార్యక్రమానికి విచ్చేసారు.ఈ కార్యక్రమం ముందుగా చింతూరు ప్రధాన కూడలి నందు గల భారత రాజ్యాంగ నిర్మాత డా:బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి సభా ప్రాంగణం అయినటువంటి ఏఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో సమావేశం నిర్వహించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన అడ్వకెట్ అవులూరి సత్యనారాయణ మాట్లాడుతూ ఎస్సి సామజిక వర్గాలపై జరుగుచున్న అవాంఛనీయ సంఘటనలను ప్రతీ ఒక్కరూ ఖండించాలని,సమాజంలో జరుగుచున్న అన్ని దురాగతాలను ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. అనంతరం కూనవరం మండల అధ్యక్షులు కొక్కిరేని రవీంద్ర మాట్లాడుతూ అంబేద్కర్ మహనీయుని ఆశయాలను ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని,ఆనాడు అంబేద్కర్ గనుక రిజర్వేషన్స్ కల్పించకపోతే ఈరోజు సమాజంలో దళితుల పరిస్థితి చాలా దారుణంగా ఉండేదని తెలిపారు. తదనంతరం చింతూరు డా:బిఆర్ అంబేద్కర్ కుటుంబ సంక్షేమ సంఘం (రీ.22/2025) నూతన కమిటీనీ ఎన్నుకోవడం జరిగింది.ఈ నూతన కమిటీ అధ్యక్షులుగా సాగర్,ప్రధాన కార్యదర్శి ఇంటి సుదర్శన్ కుమార్, సహాయ కార్యదర్శిగా నక్కా విజయరత్నం, కోశాధికారిగా వసంత, గౌరవ అధ్యక్షులుగా గుబ్బల ఆనంద్,సంజయ్, గౌరవ సలహాదారులుగా ఊబా హరవింద్ బాబు, దాసరి సత్యేంద్ర కుమార్, చదలవాడ కృపాకర్, ఉపాధ్యక్షులుగా నక్కా రజనీ కుమార్, మహిళా ఉపాధ్యక్షురాలు నాగమణి, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులుగా మెల్లెం నాగేంద్ర, యేసు, గంట్ల రమేష్, వెంకట్, కట్టా శ్రీను,చీదరగడ్డ నరేష్, సురేష్, జగదీష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

రేపాక గ్రామాన్ని 41.5 కాంటూర్‌లో కలపాలి

విశాలాంధ్ర-కూనవరం : రేపాక గ్రామాన్ని 41.5 కాంటూర్ లో చేర్చి భూమి ప్యాకేజీ ఆర్ అండ్ ఆర్ ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి బాబు బొర్రయ్య డిమాండ్ చేశారు. 2022 సంవత్సరంలో ప్రభుత్వం పోలవరం ముంపునకు గురయ్యే గ్రామాలను రైడర్ సర్వేల ద్వారా గుర్తించినప్పుడు రేపాక గ్రామంలో ఊరి మధ్యలో రైడర్ సర్వే సంబంధించిన ప్లస్ గుర్తు స్టాగును వేశారు కానీ ఆ గ్రామాన్ని 41. కాంటురులో చేర్చకపోవడం ఏమిటని ప్రశ్నించారు. సచివాలయంలోని సర్వేయర్ల సిబ్బందితో సర్వే చేయించడమే కాకుండా డ్రోన్ కెమెరాలతో సర్వే కూడా చేశారు కానీ రేపాక గ్రామాన్ని 41. కాంటురులో చేర్చలేదన్నారు.ఇదే విషయమై కలెక్టర్ ని కలిసి విన్నవించినప్పుడు కలెక్టర్ కూడా ఈ గ్రామాన్ని ఎందుకు చేర్చలేదు అని ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారికి పంపించి విచారణ చేస్తామని హామీ ఇచ్చారు. రైడర్ సర్వే పేరుతో ముంపు బాధితులను తప్పుడు తడకల లెక్కలు చూపి నిర్వాసితులను గందరగోళం చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యురాలు స్థానిక సర్పంచ్ మడకం నాగమణి మాజీ సర్పంచ్ మడకం బుజ్జి మడకం సత్యనారాయణ వార్డ్ మెంబర్ మడకం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సాధన కోసం అమరావతి పయనం...

విశాలాంధ్ర-పాలకొండ : పాలకొండను జిల్లా కేంద్రంగా మార్పు చేసేందుకు పాలకొండ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో అమరావతికి సాధన సమితి సభ్యులు పయనమయ్యారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలిసేందుకు వీరు అంతా ప్రత్యేక బస్సులు శుక్రవారం రాత్రి అమరావతికి బయలుదేరి వెళ్లారు, ఇప్పటికే సాధన సమితి వివిధ దశల్లో పాలకొండలో పోరాటం సాగించింది శాంతియుత పోరాటాలు చేస్తూ ప్రజాప్రతినిధులను అధికారులను కలిసి జిల్లా సాధన కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు ఇటీవలే నిరాహార దీక్షలు భారీ ర్యాలీ నిర్వహించారు ఈ ప్రాంత ప్రజల మనోభావాలను నేరుగా ముఖ్యమంత్రి కి విన్నవించుకునేందుకు సాధన సమితి నాయకులు అమరావతి వెళ్లారు జిల్లా ఏర్పాటు కాని పక్షంలో కనీసం పాత శ్రీకాకుళం జిల్లాలో పాలకొండను కలిపి ఉంచాలని విజ్ఞప్తి చేయనున్నారు అమరావతి వెళ్లిన బృందంలో సాధన సమితి అధ్యక్షులు బుడితి అప్పలనాయుడు తుమ్మగుంట శంకర్రావు రుంకు రామకృష్ణ కిమిడి రామ్మూర్తి నాయుడు సబ్బ నానాజీ దుంపల రమేష్ బాబు వెన్నపు వెంకటరమణ పైల అక్కల నాయుడు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆంధ్రజ్యోతి సత్యం నాయుడు ఎస్ కే బుజ్జి సీనియర్ జర్నలిస్టు మజ్జి మోహన్రావు టిడిపి అగ్ర నాయకుడు వారాడ సుమంత్ నాయుడు శివ్వాల గణపతి రావు సాధన సమితి కార్యకర్తలు ఉన్నారు.

గంట జగదీశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శ

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : గుమ్మలక్ష్మీపురం గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంట జగదీశ్వరరావు కుటుంబ సభ్యులు మాజీ డిప్యూటీ సీఎం పాముల పుష్పశ్రీవాణి శనివారం సాయంత్రం పరామర్శించారు. తుంబలి సత్తిబాబు వాళ్ల అమ్మ మృతి చెందిన విషయం తెలుసుకొని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. అనారోగ్యంతో మృతి చెందడం బాధా కరం అన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మలక్ష్మీపురం, కురుపాం ఎంపిపి లు దీనమయ్య, పద్మావతి, నాయకులు ఉన్నారు.

తాగునీటి ట్యాంక్‌ను సద్వినియోగం చేసుకోండి

టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఏపీ టూరిజం డైరెక్టర్ వెంకట రమేష్‌నాయుడు

విశాలాంధ్ర-చింతపల్లి : తాగునీటి ట్యాంక్‌ను సద్వినియోగం చేసుకోవాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఏపీ టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు అన్నారు. మండలంలోని బెన్నవరం పంచాయతీలోని బొర్ర మామిడి గ్రామంలో ఆ పంచాయతీ సర్పంచ్ బచ్చల సన్యాసమ్మ ఆధ్వర్యంలో పంచాయతీ నిధులతో తాగు నీటి ట్యాంక్ ను ఏర్పాటు చేశారు. ఈ తాగునీటి ట్యాంకు ప్రారంభానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ బొర్ర మామిడి గ్రామంలో ప్రజల సౌకర్యార్థం సర్పంచ్ బచ్చల సన్యాసమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన త్రాగునీటి ట్యాంక్‌ను గ్రామస్తులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. త్రాగునీటి కల్పనకు సర్పంచ్ చేసిన కృషిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. తాగునీటి పథకాన్ని గ్రామస్తులంతా సద్వినియోగపరచుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. సర్పంచ్ సన్యాసమ్మ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని గ్రామాలలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ప్రతి గ్రామంలో నీటి ట్యాంక్‌ల ద్వారా త్రాగునీటి సమస్యకు పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో ఈ విధంగా బొర్ర మామిడి గ్రామంలో త్రాగునీటి ట్యాంక్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో పంచాయతీలకు నిధులు సమకూర్చడం వలన త్రాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు ట్యాంక్‌ల ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి అరుకు ఉపాధ్యక్షులు పూజారి నారాయణమూర్తి, డిప్పలరాజు, జర్త రాజేంద్ర, మువ్వల సత్తిబాబు, రాంబాబు, పూజారి నాగేశ్వరరావు, భాస్కర్, బూడిద నూకరాజు, బిజెపి నాయకుడు ఉల్లి రమణ, ఎం.సాంబశివ, జనసేన నాయకుడు వంతల రాజబాబు, వార్డు సభ్యుడు ఎస్ నూకరాజు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

కాఫీ కార్మికులు, యాజమాన్యంల మధ్య చర్చలు జయప్రదం కావాలి

సిఐటీయూ జిల్లా అధ్యక్షుడు చిన్నయ్య పడాల్

విశాలాంధ్ర-చింతపల్లి : ఈనెల 10న కాఫీ కార్మికులకు, యాజమాన్యానికి మధ్య చింతపల్లి డివిజనల్ కార్యాలయంలో జరగనున్న చర్చలు జయప్రదం కావాలని తాము ఆశిస్తున్నట్లు సిఐటియు జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. మండలం లోని కొమ్మంగి కాఫీ ఎస్టేట్ కు సంబంధించి గందల వీధి గ్రామంలో కాఫీ కార్మికులతో శనివారం ఆయన మాట్లాడుతూ చర్చలకు యాజమాన్యం ఇచ్చిన నోటీసు చూపిస్తూ చర్చలు సానుకూల దృక్పథంతో జరగాలని, సంస్థ రక్షణ, కార్మికుల ప్రయోజనం కోసం కాఫీ కార్మిక సంఘం, సిఐటియు కట్టుబడి ఉందన్నారు, చింతపల్లి, పాడేరు, ఆర్వి నగర్, నర్సీపట్నం డివిజనల్ మేనేజర్ల సంతకాలతో కూడిన నోటీసు చర్చలు జరుపుటకు కాఫీ కార్మిక సంఘం ముందుకొస్తుందని, అదే సందర్భంలో సిఐటియు కాఫీ కార్మిక సంఘం మాత్రమే సంస్థ రక్షణ కోసం, కార్మికుల ప్రయోజనం కోసం కోరుకుంటుందని కాఫీ కార్మిక సంఘం సిఐటియు తోనే చర్చలు జరపాలని, ఏ ఇతర సంఘంతో కలిపి చర్చలు జరిపినా తాము సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు. డిమాండ్లు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు, ఈ కార్యక్రమంలో కాఫీ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, సిఐటియు నేత మోరి వెంకటగిరి, కాఫీ కార్మికులు, సిదరి రంభ, కంతకుమారి, సిదరి సన్యాసిరావు, వంతల రామారావు, సిదరి సాయి, మర్రి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమగ్రమైన ఆరోగ్య సర్వే, స్క్రీనింగ్‌లు నిర్వహించాలి

బాలల ఆరోగ్య శ్రేయస్సుకు కృషి చేయాలి.. ఆర్.బి.ఎస్.కె పిఓ డాక్టర్ జగన్‌మోహన్

విశాలాంధ్ర-బెలగాం/గరుగుబిల్లి : ఆరోగ్య సర్వేలు, హెల్త్ స్క్రీనింగ్‌లు సమగ్రంగా నిర్వహించాలని, బాలల ఆరోగ్య నివేదికలు ఎప్పటికప్పుడు విశ్లేషణ చేసి వారి ఆరోగ్య శ్రేయస్సుకు సమష్టిగా కృషి చేయాలని రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమ (ఆర్.బి.ఎస్.కె) జిల్లా అధికారి డాక్టర్ టి.జగన్ మోహనరావు స్పష్టం చేశారు. గరుగుబిల్లి మండలం నందివానివలస, తోటపల్లిలలో శనివారం ఆకస్మికంగా సందర్శించి పిల్లల ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణ తీరు పరిశీలించారు. ముందుగా టీకా కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి వివరాలు స్పష్టంగా ఉండాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. వ్యాక్సిన్ వయల్స్ గమనించారు. పోర్టల్ లో నమోదుపై ఆరా తీశారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల ఆరోగ్య, ఎదుగుదల నివేదికల రికార్డులు తనిఖీ చేసి అసంతృప్తి వ్యక్తం చేశారు. బరువు, శారీరక ఎత్తు, స్థితి, మార్పు కొలతల నివేదికలు సమగ్రంగా ఉండాలని ఆదేశించారు. చిన్నారుల ఆరోగ్య పరిశీలన చేశారు. గ్రామస్తులతో మాట్లాడి సంచార చికిత్స వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. దీర్ఘకాలిక రోగుల ఆరోగ్యం మెరుగు పడేలా పర్యవేక్షణ ఉండాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఎన్.సిడి సర్వేపై ఆరా తీశారు. గ్రామంలో డ్రైడే నిర్వహణ తీరుపై, విసిహెచ్ యాప్ పరిశీలించారు.అనంతరం తోటపల్లి జెడ్.పి ఉన్నత పాఠశాల సందర్శించి ఉపాధ్యాయ, వైద్య సిబ్బందితో విద్యార్థుల హెల్త్ స్క్రీనింగ్ పై సమీక్షించారు. ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రల (నీలి రంగు) లభ్యతపై తెలుసుకున్నారు. రక్తహీనతతో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, నివారణ చర్యలపై ఆరా తీశారు. విద్యార్థులకు పలు ఆరోగ్య అంశాలపై ఐఈసి ప్రదర్శిస్తూ డా. జగన్ అవగాహన కల్పించారు. అలాగే పరిశుభ్రత,ఆరోగ్య అంశాల పట్ల విద్యార్థుల పరిజ్ఞానాన్ని గమనించారు. వైద్య, అంగన్వాడీ, పాఠశాల సిబ్బంది సమన్వయంతో ఉంటూ చిన్నారులు, విద్యార్థుల ఆరోగ్యంపై పర్యవేక్షణ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంఓ సూర్యనారాయణ, హెచ్ఎం జె. ప్రపూర్ణకుమారి, హెల్త్ సూపర్వైజర్ ఎం. సన్యాసమ్మ, వైద్య సిబ్బంది శ్రావణి, పద్మావతి మరియు ఉపాధ్యాయ, అంగన్వాడీ, వైద్య సిబ్బంది ఉన్నారు.

డాక్టర్ మజీదును జర్రెల ఆస్పత్రిలోనే కొనసాగించాలి

మొండిగడ్డ పంచాయతీ సర్పంచ్ అడప ప్రియాంక

విశాలాంధ్ర-జి కె వీధి : గూడెం కొత్తవీధి మండలం జర్రెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులుగా పనిచేస్తున్న డాక్టర్ వ ు జీ ద ు న ు డిప్యూటేషన్‌పై సీలేరు తరలించటం భావ్యం కాదని, ఆయన సేవలను జర్రెల పిహెచ్సి లోనే కొనసాగేలా అధికారులు చర్యలు చేపట్టాలని మొండిగడ్డ సర్పంచ్ అడప ప్రియాంక కోరారు. రోగులకు ఆయన మంచి సర్వీస్ అందించారని, ఆయన వలన రోగులు అధిక శాతం మంది జరెల పి హెచ్ సి కి రావటం ప్రారంభించారని, అటువంటి డాక్టర్ను హఠాత్తుగా డిప్యూటేషన్ పై వేరే ప్రాంతానికి బదిలీ చేయటం సరైన పద్ధతి కాదని ఈ ప్రాంత ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఆయన బదిలీని రద్దు చేయాలని, ఆయన జర్రెల పీహెచ్సీలోనే విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కోరారు.

జన్‌మన్ హౌసింగ్ లబ్ధిదారులకు ప్రభుత్వం పెంచిన రూ. లక్ష తక్షణమే చెల్లించాలి

- పివిటిజి గ్రామాల్లో 12 రకాల అభివృద్ధి పనులు పూర్తిస్థాయిలో అమలుచేయాలి
- ఈనెల 10న అన్ని మండల కేంద్రాల్లో ధర్నా జయప్రదం చేయండి
- ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలాదేవ్

విశాలాంధ్ర-చింతపల్లి : పీవీటీజీ గృహ నిర్మాణాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం పెంచిన లక్ష రూపాయలు, పాడేరు ఐటిడిఏ పరిధిలో పీఎం జన్మన్ గృహ నిర్మాణ బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలని, పీ వీ టీ జీ గ్రామాల్లో 12 రకాల అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన మండల కేంద్రాల్లో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలాదేవ్ అన్నారు. స్థానిక గిరిజన ఉద్యోగుల భవనంలో శనివారం ఆదివాసి గిరిజన సంఘం చింతపల్లి , జికే వీధి మండలాల విస్తృత సమావేశం కొర్రా బాలయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ఆదివాసీ ప్రాంతంలో వెనుక బడిన పివిటీజి గ్రామాలకు అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పీఎం జన్ మన్ పథకంలో భాగంగా ఇల్లు లేని పివిటీజి కుటుంబాలకు ఒక్కో ఇల్లు నిర్మాణానికి 2.39 లక్షల యూనిట్ ధరతో ఇల్లు మంజూరు చేశారని, ఆదివాసీ ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం కేటాయించిన యూనిట్ ధర ఇల్లు నిర్మాణానికి పెరిగిన సిమెంట్, ఐరన్, ఇసుక ధరలకు ఏ మాత్రం సరిపోడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో ఇంటి నిర్మాణానికి లక్ష రూపాయలు పెంచుతున్నట్టు ప్రకటించి జీవో విడుదల చేసిందన్నారు. జీవో విడుదల చేసి నెలలు కావస్తున్నా, గృహాలు నిర్మించుకున్న లబ్ధిదారులకు ఏ ఒక్కరికి పెంచిన డబ్బులు జమ చేయలేదని, ప్రధాన మంత్రి జన్ మన్ యోజన లో గిరిజన పీవీటీజి గ్రామాలకు 12రకాల అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం కోసం ఈ పథకం తెచ్చామని ప్రకటిస్తూ, గ్రామ స్థాయిలో ఇల్లులు తప్ప మిగిలిన 11 రకాల అభివృద్ధి కార్యక్రమాల ఊసే లేదని ఆరోపించారు. పీవీటీజి గ్రామాల్లో అనుసంధాన రహదారులు, సిమెంట్ రహదారులు, మురుగు కాలువల వ్యవస్థ, విద్యుత్ స్తంభాలు, సామాజిక భవనాలు, చెక్ డ్యామ్, అంగన్వాడీ భవనాలు, పోడు భూమి పట్టాలు పంపిణీ మొదలైన అనేక కార్యక్రమాలు చేయాల్సి ఉందన్నారు. కాని ఏ ఒక్క గ్రామానికి మిగిలిన అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసిన దాఖలాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. పీఎం జన్మన్ పథకంలో ప్రకటించిన విదంగా పీవీటీజి గ్రామాలకు మిగిలిన 11 రకాల అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయాలనీ, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన లక్ష రూపాయల బిల్లును గృహాలు నిర్మాణం చేసుకున్న లబ్ధిదారులకు తక్షణమే చెల్లించాలని, లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ ధర్మన్నపడాల్, చింతపల్లి, జీకే వీధి మండల కార్యదర్శిలు సాగిన చిరంజీవి, ముర్ల చంటిబాబు, మండల నాయకులు సింహాచలం, రాంబాబు, దావిదు, లక్ష్మయ్య, రామచంద్ర, మహేష్, కృష్ణ, రమేష్, జగన్, కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉఫాధ్యాయుడికి ఘనంగా సన్మానం

విశాలాంధ్ర-కొయ్యూరు : మూడేళ్ల పాటు ఉపాధ్యాయునిగా పనిచేసి అందరి మదిలో గుర్తుండే విధంగా నిలిచిన సాయిబాబా మాస్టర్ తాడ పంచాయితీ కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో నుంచి ప్రమోషన్‌తో బదిలీపై వెళుతున్న సందర్భంగా గ్రామస్తులు, విధ్యార్థులు తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. సర్పంచ్ సుర్ల చంద్రరావు ఆధ్వర్యంలో రావణా పల్లి ఎంపీటీసీ ఇరవాడ సత్యవేణి, స్కూల్ కమిటీ ఛైర్మన్ తల్లిదండ్రులు శుక్రవారం స్థానిక పాఠశాలలో బదిలీ ఉఫాధ్యాయున్నిని దూశాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో పాఠశాల ఉపాద్యాయులు గా చాల మంది టీచర్స్ వస్తూ, బదిలీ పై వెళుతుంటారని, అయితే సాయిబాబా వంటి ఉపాద్యాయులు పాఠశాల అభివృద్ధి, పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ కలిగి ఉండేవారు కొందరే ఉంటారనీ, ఆలాంటి టీచరే సాయిబాబా అని కొనియాడారు. ప్రమోషన్‌తో బదిలీ పై వెళుతున్న అతని సేవలను సర్వత్రా కొనియాడారు. అనంతరం పాఠశాలలో 150 సంవత్సర వందే మాతరం వేడుకలను నిర్వహించి విద్యార్థులతో గేయాలను పాడించారు.ఈ సన్మాన కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రీముల చంద్రరావు,సీపీఐ నేత ఇరవాడదేముడు, వార్డు సభ్యులు సత్యవతి, ఛైర్మెన్ కృష్ణ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేటి నుంచి మండలంలో శిక్షణా ఐఏఎస్‌ల పర్యటన

ఏర్పాట్లు పర్యవేక్షించిన రంపచోడవరం సబ్ కలెక్టర్, డీఎస్పీలు

విశాలాంధ్ర-వై.రామవరం : అల్లూరి జిల్లా వై.రామవరం మండలంలో 12మంది ట్రైనీ ఐఏఎస్‌లు నేటినుంచి ఈ నెల 16 వరకు పర్యటించనున్నారు.వీరి పర్యటనకు సంబంధించిన వసతులు, పోలీసు బందోబస్తు తదితర ఏర్పాట్లపై శనివారం రంపచోడవరం ఇంచార్జి సబ్ కలెక్టర్ పి. అంబేద్కర్, డీఎస్పీ ప్రశాంత్‌లు మండలంలో పర్యవేక్షణ జరిపారు. చవిటి దిబ్బలు, దాలిపాడు, యార్లగడ్డలలో ఆశ్రమ పాఠశాలలు, సచివాలయాలు సందర్శించారు.యార్లగడ్డ పంచాయితీ పరిధిలో 6 గురు, దాలిపాడు పరిధిలో 6 గురు ట్రైనీ ఐఏఎస్‌లు పర్యటించి భౌగోళిక పరిస్థితులు, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలపై అవగాహన పొందుతారని అధికారులు తెలిపారు.పోలీస్ సెక్యూరిటీ మరియు వసతుల కల్పనపై స్థానిక తహసీల్దార్ వేణుగోపాల్, ఎస్సై రామక్రిష్ణ లకు అధికారులు సూచనలిచ్చారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటీకరణ విరమించుకోవాలి : సీపీఎం డిమాండ్

విశాలాంధ్ర-మక్కువ : మండల కేంద్రంలో మధ్యాహ్నం భోజనం కార్మిక సంఘం కార్మికులు సమావేశం జరిగింది. అనంతరం భోజన నిర్వహకుల సమస్యలపై నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి మరియు శ్రామిక మహిళ జిల్లా నాయకులు మరియు భోజనం నిర్వాహకుల సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ వై నాయుడు, వి.రామలక్ష్మి శాంత కుమారి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో గత 22 సంవత్సరాలుగా విజయవంతంగా నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటీకరించే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నదని,అందులో భాగంగానే ప్రతి మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలలు, హైస్కూల్లలలో ప్రస్తుతం నిర్వహిస్తున్న వంట విధానాన్ని రద్దుచేసి మండలానికి ఒక చోట స్మార్ట్ కిచెన్ పేరుతో సామూహిక వంటశాలలు నిర్వహించేందుకు జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రయత్నం చేస్తున్నారని ఈ ప్రయత్నాలను వ్యతిరేకిస్తున్నాము అన్నారు 9 సంవత్సరాల పాటు సిల్లిగవ్వ జీతం లేకుండా స్కూల్లో పిల్లలకు వేడివేడి భోజనాలు ఉండి అనారోగ్యాలు పాలై అప్పులు చేసి తాళిబొట్లు తనకా పెట్టి మధ్యాహ్న భోజన పథకాన్ని విజయవంతంగా నడుపుతున్న కార్మికులు పొట్ట కొట్టడం వాళ్ళ బ్రతుకులను రోడ్డుపైకి నెట్టి వేయడానికి ప్రయత్నం చేయడం చాలా అన్యాయం.ఇప్పటికే జిల్లాలు మూడు పట్టణ ప్రాంతాల్లో కేంద్రీకృత వంటశాలలో ఏర్పాటుచేసి పంపిణీ చేయాలన్న ఆలోచన విరమించుకోవాలి అలాగే మండలంలోని వేలాదిమంది మంది విద్యార్థులకు ఒకే చోట వంటవండి వాహనాల ద్వారా పంపిణీ చేయాలనుకోవడం దుర్మార్గమైన చర్యని విమర్శించారు. గ్రామీణ ప్రాంతంలో ఈ విధానం అమలు చేస్తే పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పూర్తిగా అందకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు,గత అనేక సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన నిర్వహకులు సేవా దృక్పథంతో ఈ పథకం నిర్వహిస్తున్నారని లక్షల రూపాయలు ముందస్తు పెట్టుబడులు పెట్టి నిర్వహిస్తుంటే వారికి నష్టం చేకూర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు? వీరందరికి కనీస వేతనాలు చెల్లించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకుండా ఈ రకంగా ఉన్న ఉపాధిని కూడా తీసేయడం అత్యంత నీచమైన చర్యని అన్నారు. మహిళలను ఉద్ధరిస్తామన్న రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ఇలా మహిళలకు ద్రోహం ఏమిటని ప్రశ్నించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించి వారి వద్ద నుండి లక్షల్లో కమిషన్లు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు చేస్తున్న ప్రయత్నం ఇదని విమర్శించారు. ఈ ప్రైవేటీకరణ విధానాన్ని మధ్యాహ్న భోజన నిర్వాహకుల సంఘం, సిఐటియు వ్యతిరేకిస్తున్నదని,దీనిపై జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్న నిర్వాహకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఐక్యం చేసి పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు! ఈనెల 23న భోజనం నిర్వాహకుల సమస్యలపై మక్కువ మండల కేంద్రంలో జరిగే కార్యక్రమంలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో మధ్యాహ్న భోజన నిర్వాహకుల సంఘం మండల నాయకులు జ్యోతి, పార్వతి, రవణమ్మ, లక్ష్మి, సిఐటియు మండల నాయకులు జి కృష్ణారావు, ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి తాడంగి ప్రభాకరరావు పాల్గొన్నారూ.

ఎన్నికల హామీలు గాలికి... వెళ్ళేదెలా ప్రజల్లోకి...

- అంతర్మథనంలో తెలుగు తమ్ముళ్లు
- వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్న వైసీపీ
- అయోమయంలో నియోజకవర్గ నాయకులు
- కురుపాం నియోజకవర్గ నాయకులపై చిన్న చూపు
- మూగనోము పట్టిన ముఖ్య నేతలు



విశాలాంధ్ర-కురుపాం : సాధరంగా ఎన్నికల సమాచారం వస్తే గ్రామస్థాయి నుంచి పట్టణాల్లో వరకూ సందడి వాతావరణంలో కోలాహలంగా ఉంటుంది. అధికార పార్టీ నాయకులు, కార్యకర్తల్లో మరింత ఉత్సాహం ఉరకలు వేస్తుంది. కానీ అందుకు భిన్నంగా ఉంది కురుపాం నియోజకవర్గంలో ప్రస్తుత పరిస్థితి. దశాబ్దాలుగా నియోజకవర్గాన్ని పట్టి పీడిస్తున్న దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం చేస్తామని ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను ఏడాదిన్నర కావస్తున్నా పరిష్కార చర్యలు ప్రారంభించడానికి కూటమి ప్రభుత్వం ప్రారంభించక పోవడంతో కూటమి నాయకులలో ఒకింత అయోమయ పరిస్థితి నెలకొంది. పూర్ణపాడు-లాబేసు వంతెన నిర్మాణానికి నిధుల మంజూరు ప్రకటన మినహా మిగిలిన దీర్ఘకాలిక సమస్యలు ఇంకా ప్రజలకు ఇబ్బందులు గురి చేస్తూనే ఉన్నాయని చెప్పకతప్పదు.ఎనిమిదేళ్ళ క్రితం నియోజకవర్గంలో ప్రవేసించిన ఏనుగులువందల ఎకరాల పంటలు నాశనం చేసి తాము చనిపోయి పదుల సంఖ్యలో ప్రాణాలు బలికొన్నాయి..ఇంకా రైతులకు నరకం చూపిస్తూనే ఉన్నాయి. గత ఏడాది గిరిశిఖరాల్లోకి వచ్చిన మరో గుంపు ఏనుగులు గిరిజనానికి కంటి మీద కునుకు లేకుండా చేస్తూ నష్టం కలిగిస్తూ ఉన్నాయి. సాగునీటి ప్రాజెక్టులు గుమ్మిడి గెడ్డ రిజర్వాయర్, కేదారిపురం సీమలగెడ్డ రిజర్వాయర్, రేగిడి గెడ్డ-ఒట్టి గెడ్డ అనుసంధానం , కొమరాడ మండలం అంతర రాష్ట్ర రహదారి శాస్వితంగా నిర్మాణం, కురుపాం, గుమ్మ లక్ష్మీ పురం సామాజిక ఆరోగ్య కేంద్ర నూతన భవనాలు ప్రారంభించి ఏజెన్సీ ప్రాంతంలో మరింత మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి ,విద్యాసంస్థలు అభివృద్ధి, కురుపాం జెఎన్టియు గిరిజన ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణ పనులు పూర్తి, తరగతులు ప్రారంభం ,రహదారులు లేని గిరి శిఖరాలకు రహదారి నిర్మాణం ,ఏజెన్సీ ప్రాంతంలో మౌళిక వసతులు అభివృద్ధి వంటి హామీలు నెరవేర్చటంలో జరుగుతున్న నిర్లక్ష్యం స్థానిక ఎన్నికలలో అభ్యర్థులు కు ప్రాణసంకటంగా మారింది. అంతే కాకుండా ఇటీవల కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ప్రత్యేక అవసరాల గల ఫించన్‌దారులకు నోటీసులు, నిత్యవసర సరుకులు డోర్ డెలివరీ నిలిపివేత, యూరియా పంపిణీలో గందరగోళం, ఇంకా కొన్ని చోట్ల డోళీ మోతలు వంటి సాంకేతిక అంశాలతో అంతర్మధనం కు గురౌతున్నారు. అదును చూసి ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఉన్న సిటింగ్ సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ముఖ్య నాయకులతో కార్యశాల నిర్వహించి తమ ఓటు బ్యాంకు చెదిరి పోకుండా, అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన అనుభవాలు పునరావృతం కాకుండా చాపకింద నీరులా వ్యూహాత్మక చర్యలు ప్రారంభించింది.ప్రస్తుత ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను, పనులు ప్రజల్లోకి తీసుకుని వెళ్ళేందుకు నాయకులు తటపటాయిస్తుంటే, ప్రతిపక్ష వైసీపీ ప్రజాసమస్యలపై, కూటమి ప్రభుత్వం నిర్ణయాలు ఎండగడుతూ గ్రామాల్లో సమావేశాలు నిర్వహించేస్తున్నారు. అందులోనే అదునుగా ప్రచారం చేసేస్తున్నారు. రాష్ట్ర విప్ ఎమ్మెల్యే తోయక జగధీశ్వరి ఐదు మండలాల్లో నాయకులు ను సమన్వయం చేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ తెలుగు దేశం పార్టీలో నాయకులు సీనియర్లు కావడంతో అడపాదడపా విభేదాలు బహిర్గతం అవుతూనే ఉన్నాయి. ఈ పరిస్థితి ద్వితీయ శ్రేణి నాయకత్వం పై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఇటీవల జరిగిన మండల కన్వీనర్ ల ఎన్నికల్లో నాయకులు పదవి కోసం బల ప్రదర్శన లు ,అగ్ర నాయకత్వానికి పిర్యాదు లు వంటివి చోటు చేసుకోవడం ప్రజలను విస్మయానికి గురి చేసింది

రాజకీయ నిరుద్యోగులుగా మిగిలిన ఉద్దండులు : తెలుగుదేశం పార్టి అధిష్టానం ఆదేశాలు శిరసావహించి ముప్పై ఏళ్ళు చరిత్ర తిరగరాయటంలో కీలకమైన నియోజకవర్గ తెలుగు దేశం పార్టి రాజకీయ ముఖ్య నేతలు వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ ,దత్తి లక్ష్మణరావు, డొంకాడ రామకృష్ణ, గులిపిల్లి సుదర్శనరావు, కోలా రంజిత్ కుమార్ మరికొందరు ఇంకా రాజకీయ నిరుద్యోగులగానే మిగిలి పోయారు. ఎన్నికల ముందు అదిష్టానం ఇచ్చిన హామీలను గాలికి వదిలి వేయడం తో రాజకీయ నిరుద్యోగుల సంఖ్య అధికంగా ఉండటం , పార్టీ అధినాయకత్వం కురుపాం నియోజకవర్గం నాయకులుకు నామినేటెడ్ పదవులు కేటాయింపులో గుర్తింపు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో కేడర్‌కు అంతుపట్టని స్థితి. ఎన్నో సంవత్సరాల కాలంగా తెలుగుదేశం పార్టీని నమ్ముకుని పార్టీ అధికారంలోకి వస్తే ఉపాధి ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఆశపడిన వారికి ఇంకా న్యాయం జరుగలేదని ,తాజా పరిస్థితులు జరుగుతాయో లేదో అన్న సంగ్దిద్ధం నెలకొంది.. ప్రస్తుత పరిస్థితుల్లో స్థానిక ఎన్నికల నగరా మోగితే పరిస్థితిపై తెలుగు తమ్ముళ్ల అంతర్మథనంలో నాయకులు కార్యకర్తలు సతమతమవుతున్నారు.

కురుపాంపై పార్టీ అదిష్టానానికి చిన్న చూపెందుకో... : ఎన్నికల ముందు వర్గాలుగా ఉన్న కేడర్ ను ఏక తాటిపైకి తీసుకుని వచ్చేందుకు పలుదపాలుగా పార్టీ చేసిన సంప్రదింపులు ,బుజ్జగింపులు ,సమన్వయం చేస్తూ పార్టీ అధిష్టానం అంతా సమష్టిగా ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు ధ్యేయంగా పనిచేయండి... పార్టీ పరిపాలన వచ్చిన తర్వాత అందరికీ న్యాయం జరిగే విధంగా నామినేటెడ్ పదవులు తప్పనిసరి గా ఇవ్వడం జరుగుతుందని జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ,కార్యదర్శి లోకేష్ హామీ ఇచ్చారు... ఇప్పుడు మీనమేషాలు లెక్కించడం తీవ్ర నిరాశతో వున్నారు.

ఘనంగా బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు : బీజేపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

విశాలాంధ్ర - చింతపల్లి/పాడేరు: బిర్సా ముండా 150 వ జయంతి కార్యక్రమం ప్రతి ఒక్కరికి పర్వ దినమని బీ జే పి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పీ వీ ఎన్ మాధవ్ అన్నారు. ముందుగా ఆంధ్రా కశ్మీర్ లమ్మసింగి చేరుకున్న ఆయనకు ఆ పార్టీ నాయకులు సాదరంగా స్వాగతం పలికారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోనంగి బాలయ్య పడాల్, కదుళ్ల శ్రీనివాసరావు, అరకు పార్లమెంట్ కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి దుక్కేరి ప్రభాకరరావు, ఓ బీ సి జిల్లా అధ్యక్షుడు కాకరాపల్లి సుబ్రహ్మణ్యం లతో కలిసి పాడేరు చేరుకున్న ఆయన పార్టీ నాయకులు అక్కడ నిర్వహించిన బీర్స ముండా 150వ జయంతి వేడుకలలో పాల్గొన్నారు. గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచారాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో లంబసింగి గ్రామ దేవత పోలేరమ్మ తల్లి గఆలయ నిర్మాణం కోసం, అదే విధంగా గ్రామంలో సమస్యల పై స్థానికుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మొండెంఖల్‌లో పలు కుటుంబాలను మాజీ ఉపముఖ్యమంత్రి పరామర్శ

విశాలాంధ్ర-కురుపాం : మండలంలోని మొండెం ఖల్‌లో ఇటీవల మరణించిన పలు కుటుంబాలకు శనివారం ఉదయం మాజీ ఉపముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి నాయకులు, కార్యకర్తలతో కలిసి పరామర్శించారు. ఉఫాధ్యాయులుగా పనిచేసిన రాచ నినిల్ కుమార్, పైల పకీర్ ఇటీవల అకాల మరణం చెందడంతో వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్య లను పరామర్శించి మా ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.మరణానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ పద్మావతి, జడ్పీటీసీ సుజాత ,మండల కన్వీనర్ గౌరీశంకర్ ,ఎంపీటీసీలు విద్యారాణి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పేజి : 4
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
ఆదివారం 9, నవంబరు 2025

ఏజెన్సీ గిరిజనల పై ప్రేమను చూపిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్

విశాలాంధ్ర-జీకే వీధి : జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు గిరిజన ప్రాంత ప్రజల పట్ల విశేషమైన ప్రేమాభిమానాలు ఉన్నాయని అందుకు నిదర్శనంగా రొంపల్లి గ్రామపంచాయతీ లోని గూడెం గ్రామం నిదర్శనమని, 75 ఏళ్ల నాటి కలను ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిజం చేశారని మరొక్కసారి తన ప్రత్యేక ప్రేమను గిరిజనులపై చూపించరని అరకు పార్లమెంట్ జనసేన పార్టీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గొర్లె వీర వెంకట్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ అనంతగిరి మండలం రొంపల్లి గ్రామ పంచాయతీలోని మారుమూల గిరిజన గ్రామం గూడెం విద్యుతీకరణ పొందింది. గూడెం, మండల ప్రధాన కార్యాలయం నుండి సుమారు 50 కిలోమీటర్ల దూరంలో, 17 గిరిజన కుటుంబాల నివాసస్థానం. ఈ గ్రామానికి ఇంతవరకు రోడ్లు, సురక్షిత తాగునీరు, విద్యుత్ వంటి ప్రాథమిక సౌకర్యాలు లేవు. తరాలుగా ప్రజలు ఒంటరిగా, అడవి జంతువుల భయంతో రాత్రులు గడిపారు. గిరిజనుల ఇబ్బందులను గుర్తించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఐదు నెలలలో ఆ గ్రామానికి విద్యుత్ అందించాలని నిర్దేశించారు. ఆయన ఆదేశాల మేరకు, సుమారు 9.5 కిలోమీటర్ల వ్యవధిలో 217 విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయబడింది. మొత్తం ప్రాజెక్టు ఖర్చు 80 లక్షల రూపాయల పైగా ఉండగా, 15 రోజుల్లోనే పూర్తి చేయబడింది.ప్రతి ఇంటికి ఐదు ఎల్ఈడి బల్బులు మరియు ఒక ఫ్యాన్ ఇచ్చి, స్వాతంత్రం తర్వాత గూడెం గ్రామానికి మొదిసారి విద్యుత్ వెలుగులు అందాయి. ఇది 17 గిరిజన కుటుంబాల జీవితాల్లో కొత్త కాంతి, సౌకర్యం తీసుకువచ్చింది. "గిరిజనుల పట్ల ప్రేమ, ఆదరణ కలిగిన వ్యక్తి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పపన్ కళ్యాణ్ ద్వారానే గిరిజస ప్రాంతం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుంది"అని గొర్లే వీర వెంకట్ అన్నారు.

సురగడవలస ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక సందర్శన

విశాలాంధ్ర-పాచిపెంట : మండలంలోని సురగడవలస ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి ఆకస్మికంగా సందర్శన చేశారు.పాఠశాలలో ముస్తాబు కార్యక్రమం, పాఠశాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ సంతృపి వ్యక్తం చేశారు.

బాల పంచాయతీల ద్వారా నైపుణ్యత పెంచుకోండి

కిషోర్ బాలికలకు ప్రాజెక్టు డైరెక్టర్ సునీత సూచన

విశాలాంధ్ర-చింతపల్లి : బాల పంచాయితీ కార్యక్రమాల ద్వారా కిషోర్ బాలికలు తమ సమస్యలను స్వయంగా గుర్తించి పరిష్కరించుకునే విధంగా నాయకత్వం నైపుణ్యాలు అభివృద్ధి చేసుకుంటున్నారని వాసవ్య మహిళా మండలి ప్రాజెక్టు డైరెక్టర్ సునీత అన్నారు.మండలంలోని కొమ్మంగి, కొత్తపాలెం, పెద బరడ, లోతుగెడ్డ, చౌడుపల్లి, అన్నవరం, తమ్మెంగుల గ్రామ పంచాయితీల పరిధిలోని గ్రామాలు,పాఠశాలల్లో ఇప్పటివరకు 20 బాల పంచాయతీ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ బాల పంచాయితీలు ద్వారా కిషోర్ బాలికలు తమ సమస్యలను స్వయంగా గుర్తించి పరిష్కార మార్గాలు కనుగొనగలిగే నాయకత్వ నైపుణ్యాలు అభివృద్ధి చేసుకుంటున్నారన్నారు. బాల పంచాయితీల ద్వారా బాలికలు విద్య, ఆరోగ్యం, భద్రత, బాల్యవివాహాల నివారణ, సామాజిక అవగాహన వంటి అంశాలపై చైతన్యం పొందుతున్నారన్నారు. ఈ చర్య గ్రామీణ స్థాయిలో బాలికలలో స్వీయ విశ్వాసం, నిర్ణయ సామర్థ్యాన్ని పెంపొందించడంలో దోహద పడుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వాసవ్య మహిళా మండలి సమన్వయకర్త సుబ్బారావు, సంగీత, సంధ్య, వాసవ్య మహిళా మండలి సిబ్బంది, ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు సిబ్బంది, గ్రామస్థులు, అధిక సంఖ్యలో బాలికలు పాల్గొన్నారు.